క్లుప్తంగా

సీఎం జగన్ దయతోనే బతుకుపై ఆశ



డయాలసిస్ బాధితుడికి పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీదుర్గ

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు బతుకుపై ఆశ కల్పించారని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఏలూరు మండలం కోటేశ్వరదుర్గాపురం గ్రామానికి చెందిన నబిగిరి వెంకటేశ్వరరావు అన్నారు. తనకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ రూ.10 వేలతో ప్రాణం కాపాడుకుంటున్నట్లు చెప్పారు. కోటేశ్వరదుర్గాపురంలో మంగళవారం ఆయన సర్పంచ్ లక్ష్మీదుర్గ చేతులు మీదుగా పింఛన్ అందుకుని, పైవిధంగా స్పందించారు.

కూర్మావతారంలో జనార్దన స్వామి దర్శనం



జనార్దన స్వామి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక అగ్రహారం భూ, నీళా సమేత జనార్దన స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా స్వామి వారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన చేశారు. తిరుప్పావై సేవా కాలం నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణగావించారు. రాత్రి స్వామివారికి కూర్మావతార అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వంగల పవన్ కుమార్ పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వీరభద్రునికి వెండి సమర్పణ



ఆలయ కమిటీ సభ్యులకు వెండిని సమర్పిస్తున్న దాతలు

కామవరపుకోట : స్థానిక వీరభద్ర స్వామి, అమ్మవార్ల ఆలయ ముఖద్వారం నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రు మండలం భువనపల్లి గ్రామానికి చెందిన కొత్తేల సుబ్బారావు, కుమారుడు కొత్తేల కార్తికేయ ఒక కేజీ వెండిని బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం ఈ వెండిని అందజేశారు. ఆలయ ధర్మకర్త కొండూరు శ్రీధర్, కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శ్రీను, వందనపు మురళి, ఉదయ్ కుమార్, కాశీ, రామకృష్ణ, అర్చకులు మేడూరి శర్మ, అంబికేశ్వర శర్మ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుల ఖాతాల్లో నష్టపరిహారం జమ

కుక్కునూరు : జూన్ నెలలో గోదావరి వరదల కారణంగా ఇళ్లు కూలిపోయి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రూ.10 వేలు మంగళవారం కుక్కునూరు ఏ బ్లాక్‌కు సంబంధించిన ముగ్గురు బాధితుల ఖాతాల్లో జమైంది. గోదావరి వరదతో ఇళ్లు కూలిపోయిన వారి ఖాతాల్లో ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల నష్ట పరిహారం వెంటనే జమచేయాలని కోరుతూ కుక్కునూరు ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు డిసెంబర్ 31న జెడ్పీ సీఈఓ ను కలిసి వినతిపత్రం అందించారు. కాగా మంగళవారం కుక్కునూరు ఏ బ్లాక్‌కు చెందిన ముగ్గురి బాధితుల ఖాతాల్లో సొమ్ము జమ కావడంతో తక్కిన వారికి కూడా త్వరలోనే నష్టపరిహారం అందుతుందని బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్

- మేయర్ నూర్జహాన్
- చదువుల తల్లి సావిత్రిబాయికి ఘన నివాళి



మేయర్ నూర్జహాన్‌ను సత్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



ఏలూరు బీడీ కాలనీ స్కూల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జి

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సముచిత స్థానం కల్పిస్తున్నారని నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. సామాజిక విప్లవ నేత, భారత మొదటి మహిళా టీచర్, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని మేయర్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. మేయరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూర్జహాన్ మాట్లాడుతూ గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుని వదిలేశాయని, ఇందుకు భిన్నంగా సీఎం జగన్ బీసీలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని వివరించారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే బీసీ మహిళనైన తాను ఏలూరు నగరానికి రెండోసారి మేయర్‌ను కాగలిగానంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని సహకారంతో కార్పొరేషన్ పరిధిలోని బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వారి అభివృద్ధికి పాటు పడతానని చెప్పారు. తొలుత బీసీ నాయకులు మేయర్ నూర్జహాన్‌కు సావిత్రిబాయి ఫొటోతో కూడిన మెమెంటోను అందజేశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు, తూర్పుకాపు సంఘం నాయకులు అబ్బిరెడ్డి రంగ ముత్యాలు, తెలకల సంఘం నాయకులు ఎం.రామారావు, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు గుత్తుల బాలా త్రిపుర సుందరి, మెగా దుర్గారావు, నల్లబాటి రాజేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

స్థానిక నరసింహారావుపేటలోని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏఐఏవైఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు మాట్లాడుతూ జనవరి 3ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. పల్లా యేసేబు, గారపాటి నాగేశ్వరరావు, నమ్మిన నాగార్జున, మాండ్రు మధుబాబు, ఇ.ధర్మ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మహిళ సావిత్రిబాయి

చదువుల తల్లి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయ్ పూలే గొప్ప మహిళ అని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి కొనియాడారు. ప్రజా సంఘాలు, సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి రవి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సీపీఎం నేత ఎ.శ్యామలరాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ మార్పు

ఏలూరు బీడీ కాలనీ సెయింట్ ఆంథోనీ పబ్లిక్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సమాజ సేవ అందించిన గొప్ప సంఘ సంస్కర్త, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని చెప్పిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేతర అజయ్ బాబు, కార్పొరేటర్ తంగిరాల సురేష్, తోట ఎడ్వర్డ్, డీబీఆర్‌సీ జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి, పాఠశాల హెచ్‌ఎం రమ్య, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీరామ్‌నగర్ ఎంపీయూపీ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం హెచ్‌ఎం బేతాళ సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బహుజన క్యాలెండర్లు, ఉపాధ్యాయులకు సంఘం డైరీలను అందజేశారు.

ఏలూరు కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటు



కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల నియామక పత్రం అందిస్తున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: ఏలూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఐదుగురు కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో కిలాడి జ్యోతి (39వ డివిజన్), ఇలియాస్ పాషా (45వ డివిజన్), అద్దంకి హరిబాబు (26వ డివిజన్), మునగాల కేదారేశ్వరి (18వ డివిజన్), ఇమ్మానుయేల్ జయకర్ (5వ డివిజన్) ఉన్నారు. వీరికి నగర మేయర్ షేక్ నూర్జహాన్ మంగళవారం ఉదయం నియామక పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని సారథ్యంలో ఏలూరు నగరాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు, సౌకర్యాలు కల్పించేందుకు సమష్టిగా కృషి చేయాలని మేయర్ సూచించారు. నూతన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కిలాడి దుర్గారావు, ఇనపనూరి జగదీష్ ఉన్నారు.

సీఎం జగన్ కృషితో విద్యాభివృద్ధి



విద్యార్థినికి ట్యాబ్ అందిస్తున్న కార్పొరేటర్ తంగెళ్ల రాము

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి సాధ్యమవుతోందని కార్పొరేటర్ తంగెళ్ల రాము అన్నారు. మంగళవారం 15 డివిజన్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. టీడీపీ హయాంలో కంప్యూటర్ నాలెడ్జ్, ట్యాబ్స్ ఉన్నత వర్గానికే పరిమితమయ్యాయన్నారు. నేడు సీఎం జగన్ పాలనలో బడుగు, బలహీనవర్గాల పిల్లల చేతులకు సైతం ట్యాబ్స్ అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లో సైతం ఇంగ్లిషు మీడియంలో అందుబాటులో వచ్చిందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పెదబోయిన లక్ష్మీనారాయణ, పాముల కమలహాసన్, వైఎస్సార్‌సీపీ నాయకులు యలగా అన్నవరం, ఈపిచర్ల మణిరాజు, ఏనుగుల ఉమాదేవి, అబ్బిరెడ్డి రంగముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ మార్గదర్శకత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు



పోలసానిపల్లిలో విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, పుస్తకాలను అందించిన దృశ్యం

భీమడోలు : కెరీర్ మార్గదర్శకత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందని జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు అన్నారు. మండలంలోని పూళ్ల, ఎంఎంపురం, కురెళ్లగూడెం, గుండుగొలను, భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, పోలసానిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని బాలబాలికలకు మంగళవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, ప్రతిభ గల విద్యార్థులు 23 మందికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, పుస్తకాలు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కెరీర్ గైడెన్స్ జిల్లా డైరెక్టర్లు టీవీ ఉమామహేశ్వరరావు, తాడేపల్లి మోహనరావు, జి.నూకరాజు మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఇష్టపడితో చదివితే ఉన్నతంగా రాణిస్తారని, లక్ష్య సాధనకు ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. తొలుత బాలబాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, ఏలూరి వీరాస్వామి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటకృష్ణారావు, పెద్దలు దాసం మంగయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలి



చింతలపూడిలో నిరసన ప్రదర్శన చేస్తున్న హిందువులు

చింతలపూడి : తెలంగాణ రాష్ట్రం వరంగల్ సభలో హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా అయ్యప్ప స్వామి పుట్టుక, హిందూ దేవుళ్లపై అనుచితంగా, అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్, రేంజర్ల రాజేష్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ ప్రచార కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయం నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు హిందూ భక్తులు ప్రదర్శన నిర్వహించారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. బోసుబొమ్మ సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడి నిరసన తెలిపారు. నిరసనలో పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కృష్ణజ్యోతికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు విశ్వనాధరావు శ్రీనివాసరావు, గురుస్వాములు మల్లిఖార్జున్, కాలినీడి రాంబాబు, ఎస్ దుర్గారావు, తోట శివనాగరాజు, శేఖర్, ముత్యాల శ్రీనివాసరావు, కొట్టే నారాయణ, రవికుమార్, తోట వెంకట నారాయణ, మణికుమార్, సిరగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఆరాధ్య దైవం జయపాల్ సింగ్



ఐటీడీఏ వైటీసీలో యువతకు గడియారాన్ని బహుకరిస్తున్న జేఏసీ నాయకులు

బుట్టాయగూడెం : భారత రాజ్యాంగ రూపకల్పనలో డ్రాఫింగ్ కమిటీ సభ్యుడైన జయపాల్ సింగ్ ముండా 120వ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏ వైటీసీ ప్రాంగణంలో మంగళవారం ఆదివాసీ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నడపల సోమరాజు మాట్లాడుతూ జయపాల్‌సింగ్ ముండా షెడ్యూల్ ప్రాంత రూపశిల్పే కాకుండా ఆదివాసీ ఆరాధ్య దైవమని అన్నారు. అనంతరం వైటీసీలో శిక్షణ పొందుతున్న యువతకు గడియారాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది, ఆదివాసీ మహాసభ జిల్లా కార్యదర్శి మూలెం రాంబాబు, అధ్యక్షుడు మిడియం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్ నేతలు

పెదవేగి : మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత చేయాలని కోరుతూ మంగళవారం రాత్రి పెదవేగి మండలం న్యాయంపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగల శేఖర్ మాట్లాడుతూ మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు. జనవరి 11న బెంగళూరులో జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాటా సమితి జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్తపల్లి మురళీకృష్ణ, ఎంఎస్ఎఫ్ దెందులూరు ఇన్‌చార్జి మద్దాల తిరుపతి రావు, ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ జొన్నకూటి జాన్, కోకన్వీనర్ మద్దాల మీకయిలు, మండల యువసేన అధ్యక్షుడు యర్ర రఘు, పెదపాడు ఎం ఆర్‌పీఎస్ కన్వీనర్ చోడిమేళ్ల వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాపై అవగాహన



వైఎస్సార్ ఆసరాపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం వేణుగోపాల్

దెందులూరు : వైఎస్సార్ ఆసరా పథకంలో పొదుపు, సోషల్ ఆడిట్, అర్హత కలిగిన సంఘా లు, అర్హత గల జాబితాను డిసెంబర్ 21 నుంచి 27వ తేదీ వరకు సచివాలయాల్లో ప్రదర్శించామని దెందులూరు ఏపీఎం వేణుగోపాల్ అన్నారు. సీసీలు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సెక్రటరీలు, వీఓఏ ద్వారా తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హత జాబితాలో ఏమైనా ముగించి న సంఘాలు ఉంటే వాటి జాబితా తయారు చేసి డీపీఎం బ్యాంకు లింకేజీ ద్వారా సెర్ప్‌కు మెయిల్‌ద్వారా పంపాలన్నారు. అర్హత లేని సంఘాలు ఒక్కటికూడా ఆసరా అర్హతకలిగిన తుది జాబితాలో ఉండకూడదని ఆయన అన్నారు. సమావేశంలో సీసీలు, సభ్యులు ఉన్నారు.

స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ

జంగారెడ్డిగూడెం : యువతకు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో వివిధ కోర్సులలో ఉచిత నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ వద్ద స్కిల్ హబ్ ద్వారా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, అసిస్టెంట్ డెకరేటివ్ పెయింటర్ వంటి కోర్సులలో ఉచిత నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇచ్చి తద్వారా ఉపాధి కల్పిస్తామన్నారు. పదవ తరగతి లేదా ఆపైన చదివి 18–35 సంవత్సరాలు గల యువతీ యువకులు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 6వ తేదీ లోగా స్కిల్ హబ్ ఇన్‌చార్జి రమేష్ 98495 06603 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నవోదయకు బండివారిగూడెం విద్యార్థిని ఎంపిక



విద్యార్థిని కొలుకులూరి వైష్ణవి

టి.నరసాపురం : 2022–23 విద్యాసంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ టెస్ట్‌లో బండివారిగూడెం ఎంపీయూపీ స్కూల్ విద్యార్థిని కొలుకులూరి వైష్ణవి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల వెల్లడించిన రెండవ జాబితా ఫలితాల్లో వైష్ణవి పెదవేగి జవహర్ నవోదయలో 6వ తరగతిలో ప్రవేశం పొందినట్లు చెప్పారు. విద్యార్థినిని సర్పంచ్ నాళం శిరీష, ఎంపీటీసీ చింత నాగమణి తదితరులు అభినందించారు.

జూద క్రీడలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ బాలా సురేష్

జంగారెడ్డిగూడెం రూరల్ : పేకాట, కోడి పందాలు వంటి జూద క్రీడలకు దూరంగా ఉండాలని జంగారెడ్డిగూడెం సీఐ బాలా సురేష్ అన్నారు. జూద క్రీడల వలన కలిగే అనర్థాలపై దేవులపల్లిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ బాలా సురేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పల్లెల్లో ఆనందంగా జరుపుకోవాలన్నారు. పండుగ వేళల్లో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహించినా, ఆడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు నిర్వహించే ప్రదేశాలను ఇప్పటికే గుర్తించామని, నిర్వాహకులపై బైండోవర్ కేసులు పెట్టి తహసీల్దార్ వద్ద హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, లక్కవరం ఎస్సై దుర్గ మహేశ్వరరావు పాల్గొన్నారు.

6 నుంచి హ్యాండ్‌బాల్ సెలెక్షన్స్

దెందులూరు : వేగవరం హేలాపురి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి జరగాల్సిన హ్యాండ్‌బాల్ ఎంపిక ఈ నెల 6వ తేదీకి మార్చినట్లు కళాశాల ఏఓ కరుణానిధి తెలిపారు. 8 జిల్లాల్లోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సెలక్షన్లలో పాల్గొంటారన్నారు. ప్రతిభ చాటిన క్రీడాకారులు తమిళనాడులోని వర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటారని కరుణానిధి వివరించారు. మంగళవారం కళాశాలలో హ్యాండ్‌బాల్ ఎంపికకు సంబంధించి గ్రౌండ్‌ను జేసీబీ, ట్రాక్టర్‌తో చదును చేశారు.

పేకాట శిబిరంపై దాడి

దెందులూరు : మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో మంగళవారం పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కుమార్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.60,740 నగదు స్వాధీనం చేసుకుని దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు.

ఐదుగురి అరెస్ట్

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శివారులో మంగళవారం పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 2,100 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన చెప్పారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	37
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	36
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	35
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	23
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	24
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	28
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	31
ఏలూరు -తిరుపతి	16.00	4830	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33

ధాన్యం అమ్మకాలపై అవగాహన కల్పించండి



సమావేశంలో సమీక్ష చేస్తున్న ఏఓ ప్రదీప్‌కుమార్

పెదపాడు : ధాన్యం అమ్మకాలపై ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాన్ని రైతులకు అవగాహన కల్పించాలని పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెదపాడు మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులతో ఆయన సమీక్షించారు. ఏ గ్రామంలో ఎంతమేర ధాన్యం తరలించారు, ఇంకా రైతులు నుంచి కొనాల్సిన ధాన్యం ఎంత, అవసరమైన గోనె సంచుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలి



దుద్దేపూడిలో కళాజాత నిర్వహిస్తున్న బృందం

భీమడోలు : స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోడూరుపాడు, దుద్దేపూడి సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు అన్నారు. దుద్దేపూడి గ్రామంలో సోమవారం రాత్రి ఏలూరుకు చెందిన కళాజాత బృందం నాయకుడు వి.విశ్వనాథ్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం బుర్ర కథ ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. జగనన్న సంకల్పం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, కోవిడ్, పారిశుధ్యంపై తడి, పొడి చెత్తల నిర్వహణ తదితర అంశాలపై ప్రజలను చైతన్యపర్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, గ్రామ కార్యదర్శులు వెంకట్రావు, వెజ్జు ధర్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

ఉంగుటూరు: కొత్తగూడెం గ్రామంలో మెరిసేమిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు, పాస్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 60 మంది వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీచేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి చేతులమీదుగా వృద్ధులకు చీరలు అందజేశారు. అనంతరం 100మంది చిన్నారులకు భోజనాలు పెట్టారు. నాచుగుంట వైఎస్సార్ సీపీ నాయకుడు గంటా సుబ్బారావు, పీఎం ఆనంద్, యూపీఎఫ్ ట్రెజరర్ శాంత రాజు, సెక్రటరీ రవికుమార్, ప్రతాప్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.